## కలం పోటుతో విషాన్ని కక్కే ఆ సూడో రైటర్ ఆత్మవంచన?

# ఉరి

దంతూరి పండరినాథ్ కథ

ఏర్ కండిషన్ గదిలో
కుషన్ సోఫాలో కూర్చుని
పత్రిక పేజీలు తిరగేస్తున్నాను.

అందులో కనిపించిన మరో 'సామూహిక ఆత్మహత్యల దృశ్యం' నన్ను కదిలించివేసింది.

ఆ ఇంటి యజమాని ఆర్థికంగా బాగా చితికిపోయి... ఇక బాగుపడే ఆశలేక కాఫీలో విషం కలిపి భార్యాపిల్లలకిచ్చి తనూ తాగి అంతా చచ్చిపోయారట.

ప్చ్!... నేను రాసిన డబ్బు 'సంపాదించడమెలా?' అనే పుస్తకాన్ని చదివివుంటే అతనికీ దుర్గతి పట్టేది కాదు.

నేనో రచయితని. నా మేధస్సు చాలా చురుకయిందనీ, నా ఆలోచనా పరిధి చాలా విస్తృతమయిందనీ... చాలా మంది అనుకోవటం నాకు తెలుసు.

సమాజంలో యింతమంది ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుకోవటం చూస్తే నాకు ఆశ్చర్యం వేస్తుంది. డబ్బు సంపాదించటం చాలా తేలిక... నాలా ఆలోచిస్తే! కాని సామాన్యుడు నాలా ఆలోచించలేడు కదా! అందుకే వాళ్ళ కోసం నా మేధస్సును కొంత ఖర్చుచేసి 'డబ్బు సంపాదించడమెలా?' అన్న పుస్తకాన్ని రాయాలనిపించింది. డబ్బు సంపాదించాలంటే డబ్బు పెట్టుబడి పెట్టాలి. సామాన్యుడు లక్షలు పెట్టుబడి పెట్టలేడు. అతని ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని ఆలోచించాను. అలాగే ఆలోచిస్తూ వుంటాను.

అంతే కాదు...

నేనెప్పుడూ సమాజంలో 'హావా'లా



పారుతున్న 'హాట్ టాక్'నే సబ్జెక్టుగా తీసుకొని రాస్తాను. లావా చల్లబడితే 'రాయి' అయి కదలకుండా కూర్చుంటుంది. 'హాట్ టాక్' చల్లబడితే నా పుస్తకాలూ అంతే! అందుకని అప్పటికప్పుడు రాసిపారేస్తాను'.

ఆ మధ్య (యిప్పుడు కూడా) 'షేర్' లావా సమాజంలో పారుతోంది. దాని సబ్జెక్టుగా తీసుకున్నాను. సామాన్యుడు

క్షల్లో పెట్టుబడి పెట్టకపోయినా వేలల్లో
గా పెట్టుబడి పెట్టవచ్చునో ఆలోచించాను
ఉద్యోగస్తులయితే వాళ్ళు కూడబెట్టుకున్న
ప్రావిడెంట్ ఫండు' మీద సంవత్సరానికి
ాలా తక్కువ వడ్డీ వస్తుంది. ఆ ధనాన్ని
ుణంగా తీసుకుని షేర్స్ మీద పెట్టుబడి
ట్టి ఎలా లాభాలు సంపాదించవచ్చో
ాడా ఆలోచించాను. షేర్స్ గురించి బాగా
డీ' చేసి వెంటనే నా 'స్టడీ'ని పుస్తక
ాపంలో ప్రచురించేశాను. అనుకున్నట్టు
నే పుస్తకాలు బాగా అమ్ముడయ్యాయి.
్రషరుకు, నాకూ బాగా లాభాలొచ్చాయి.
దగ్గర దాచేదేముంది. డబ్బులు సంపాదిం
లేకపోతే నేను రాయటం అనవసరం. ఆ
ాత్రం స్వార్థం ప్రతి ఒక్కరికీ వుండాలి.
ర్థం లేకపోవటం కూడా ఓ రకం
బ్బేనంటాన్నేను.

అభిమానులు అభినందనల వర్షం
రిపించారు. చాలా మంది నా సునిశిత
రిశీలనకీ, విశ్లేషణకీ ఆశ్చర్య పోయారు.
ంత మంది నా పుస్తకం చదివాక 'షేర్లు'
ని అమ్మి ఎలా డబ్బు సంపాదించాలో
శారు. మరికొంత మంది షేర్లు కొని...
టి విలువ పెరిగాక అమ్మాలని ఎదురు
ాస్తున్నట్టు రాశారు. ఇక విమర్శలంటారా
అవి ఎప్పుడూ వుండేవే! వాటిని
ంతగా పట్టించుకుంటే ఎప్పుడో రచనలు
యటం మానేయాల్సివచ్చేది. అందుకే
లు పట్టించుకోను.

ఆ రోజు వచ్చిన 'ఫ్యాన్ మెయిల్'
ుందరేసుకుని కూర్చున్నానుగాని, నా ఆ
చనలు యింకెక్కడో వున్నాయి.

ఈ మధ్య పత్రికల్లో 'సామూహిక ఆత్మహత్యల' వార్తలు ఎక్కువయిపోయాయి కారణాలు మామూలే... ఆర్థిక దుస్థితి! షేర్స్ కొని వాటి ధర పెరిగే వరకూ ఆగటం కొంత నష్టంగానూ, టెన్షన్‌గానూ వుంటుంది. నిజమే! అలా కాకుండా 'క్విక్ రొటేషన్'లో డబ్బు నెలాసంపాదించాలో ఆలోచించాను. చెప్పానుగా... నా మేథస్సు చాలా చురుకయిందని. నాకు వెంటనే 'మట్కా' జూదం తట్టింది. ఏ రోజుకారో జు ఫలితాలు తెలుస్తాయి. ఈ జూదం గురించి కూడా బాగా స్టడీ చేసాను. పుస్తకం రాయటం కూడా అయిపోయింది. ఇప్పుడు దానికి 'ముందుమాట' రాయాలి. అది మరీ మామూలుగా వుండకూడదని నా అభిప్రాయం. బాగా రాయాలంటే 'స్ఫూర్తి' కావాలి. కాని నాకు సరయిన స్ఫూర్తి దొరకటం లేదు. ముందు మాటకు స్ఫూర్తి ఏమిటా? అని మీరు ఆశ్చర్యపోవద్దు. అదంతే! నాకు అలాంటి స్ఫూర్తి ఒక్కోసారి యిలాంటి వుత్తరాలు ద్వారా కూడా దొరుకుతూ వుంటుంది.

ఎవరో... పెద్ద వుత్తరమే రాశారు. చదవసాగాను.

డియర్ సర్,

మీరు రాసిన 'డబ్బు సంపాదించడమెలా ?' అనే పుస్తకాన్ని ఆ మధ్య చదివాను. త్రిల్లయిపోయాను.

ఆ పుస్తకాన్ని నా భార్యకు కూడా చూపించాను. ఆమె మీకు ఎప్పుడూ ఓ వుత్తరమయినా రాసి వుండదు. కాని నాకులా గే మీరంటే తనకూ గొప్ప అభిమానం.

మీరు గొప్ప 'జీనియస్' అని యిద్దరమూ నమ్ముతాం. మీరు రాసిన పద్ధతిలో 'షేర్స్'కొని, అమ్మి డబ్బు సంపాదించుకోవాలని నిర్ణయించుకున్నాం. మాది అత్యాశకాదు. పెద్ద కూతురుకి పదహారేళ్ళు. నాలుగయిదేళ్ళల్లో పెళ్ళి చేయాల్సి వుంటుంది. డబ్బు కావాలి కదా... ఇద్దరం వెళ్ళి షేర్ బ్రోకర్‌ని కలిసి మాట్లాడాం.

పొదుపుగా దాచుకున్న ఇరవై వేల పి.యఫ్. లోను డ్రాచేసి అందులో నుండి ఐదువేలు పెట్టి కొన్ని షేర్లు కొన్నాం. లాభాల కోసం ఓపిగ్గా కాచుకున్నాం. అలాంటప్పుడు ఎటువంటి టెన్షను వుంటుందో కూడా మీరా పుస్తకంలో రాశారు. అది మామూలేనని మా ప్రయత్నాలు మానలేదు. దాదాపు పన్నెండువేల రూపాయలు వివిధ కంపెనీ షేర్ల మీద వెచ్చించిన మాకు ఐదువేలు లాభం వచ్చింది. నాలాంటి గుమస్తాకి అంత డబ్బు అంత తక్కువ సమయంలో రావటం కలలో కూడా సాధ్యం కాదు.


రెట్టించిన ఉత్సాహంతో డబ్బు సంపాదనకు పూనుకున్నాం. డబ్బులు పోవటం రావటం మామూలయిపోయింది. కాలం గడుస్తున్న కొద్దీ... ఈ షేర్ల బిజినెస్‌లో నాకు తల పండిపోయినట్టయింది. మీరు పుస్తకంలో రాసినదంతా నాకిప్పుడు ఈ షేర్ల ఆటలో 'ఏ,బి,సి.డీ...'లు అనిపిస్తోంది

అసలు వీటి గురించి ఏమీ తెలియని వాళ్ళకు మాత్రం మీ పుస్తకం గొప్ప 'థ్రిల్'నిస్తుంది. మొదట్లో నాకు అనిపించినట్టు... అంతే!

ఇంతకీ నేను చెప్పొచ్చే దేమిటంటే...

అసలు షేర్లు కొనే అలవాటే లేని నన్ను మీ పుస్తకం, మీ రచనాపటిమ 'టెంప్ట్' చేసి అటు నడిపించింది. అంతకు ముందు వున్నంతలో నేను భార్యాపిల్లలతో సుఖంగా వుండేవాణ్ని. ఇప్పుడు కొన్న షేర్ల విలువ పెరగటం కూడా ఎదురు చూస్తుంటే... వర్షం కోసం ఒక్క రైతు ఆశతో ఎదురు

## కోపం!



కామాక్షిని కాజువల్‌గా అడిగింది మీనాక్షి.

''మొన్న కొన్న చీరేకద వదినా! అప్పుడే ఇలా వెలిసిపోయిందే!?

''ఆ... మావారు నామీద కోపం ఈ చీర ఉతకటంలో చూపించార్లే!

''ఆ...!?!''

—సాయి గంగాధర్ చామర్తి,
(విజయవాడ).

చూడటం గుర్తుకొచ్చేది. వర్షం రాక పంట ఎండిపోయినట్టే షేర్ల విలువ పెరగక మా జీవితాలూ ఎండిపోతాయేమోనన్న 'టెన్షన్' ఎప్పుడూవుండేది.

గడిచిన కాలంలో ఈ షేర్ల వ్యవహారం లో మాకు వచ్చిన డబ్బుకంటే పోయిందే ఎక్కువ. మేం అనుభవించిన 'టెన్షన్' మీరు పుస్తకం రాసేపుడు షేర్ల స్టడీలో ప్రాక్టికల్‌గా అనుభవించిన టెన్షన్‌లాంటి దేనన్న భ్రమలో వుండిపోయాం.

ఒకసారి 'ఈజీ మనీ'కి అలవాటుపడ్డాక దాని నుండి బయట పడటం అంత సులభం కాదు. ఆ మత్తు నుండి బయటపడి జ్ఞానోదయం కలిగేసరికి మా జీవితాలు పూర్తిగా మారిపోయాయి.

పి.యఫ్.లోనే కాదు, నా భార్యా, పిల్లల వంటిమీది బంగారం కూడా అయిపోయి ఇంకా అప్పులు మిగిలాయి. జీతం డబ్బులు వడ్డీలు కట్టటానికే సరిపోవటం లేదు. ఇక యింట్లో తిండి విషయం గురించి కూడా చెప్పటం అనవసరం.

ఉన్నకాడికి 'షేర్లు' తెగ నమ్మి ఆ డబ్బుతో కొన్ని అప్పులు మాత్రం తీర్చగలి గాను. ఇంకా మిగతా అప్పుల్లో నుండి ఏదో అద్భుతం జరిగితే తప్ప బయటపడలేను. ఆ అద్భుతం జరుగుతుందన్న నమ్మకం కూడా లేదు. అలాగని ఆత్మహత్య చేసుకోవాలని అనుకోలేదు.

ఏ 'సెక్యూరిటీ' లేకుండా అప్పులిచ్చే వాళ్ళకి, వాళ్ళ అప్పులనెలా వసూలు చేసుకోవాలో కూడా బాగా తెలుసు. నా దగ్గర వాళ్ళ అస్త్రాన్ని వుపయోగించారు.

నేను ఇక వాళ్ళ అప్పులు తీర్చలేనని రూఢిగా తెలుసుకున్నాను. నా ముప్పయ్ ఆరేళ్ళ భార్యని, పదహారు, పద్నాలుగు ఏళ్ళ ఇద్దరు కూతుర్లనీ ఓ సంవత్సరంపాటు 'కాంట్రాక్టు'కు యివ్వమన్నారు. ఈ రాత్రికే వాళ్ళను తీసుకువెళ్తామని... మేం ఎక్కడికీ పారిపోకుండా బయట కాపేశారు.

వాళ్ళకు గుండాల బలం వుంది. ఈ సమస్య ఈ ఒక్కరోజుతో తీరేది కాదు. ఇలాంటి పరిస్థితుల్లో ఇక గత్యంతరం లేక ఒక నిర్ణయానికొచ్చాను. భార్యా పిల్లలని కూర్చోబెట్టి విషయం చెప్పాను.

ఎవరూ మారుమాట్లాడలేదు. బహుశ ... నా కళ్ళల్లో నీళ్ళు చూడటం నా భార్యకు, పిల్లలకు కూడా మొదటిసారయివుంటుంది.

ఇంట్లో ఎప్పటి నుండోవున్న ఎలుకల మందుని వెతకటానికి చిన్న కూతురు సహాయం చేసింది. నా భార్య కాఫీ చేశాక నేనందులో విషం కలిపాను. పెద్దకూతురు నాలుగు కప్పుల్లో ఆ విషాన్ని పోసి అందరికీ అందించింది.

మేము ఆ విషాన్ని తాగటానికి ముందు మీకీ వుత్తరం రాయాలనిపించింది. అందరినీ కాసేపు ఆగమని చెప్పాను. అలా మా జీవితాలు కొన్ని క్షణాలు పొడిగించబడ్డాయి.

మీకెందుకు ఉత్తరం రాయాలనిపించిందంటే...

మీ కలానికి గొప్ప నేర్పరితనం వుంది.

ఒక భయోత్పాతం కలిగించే రచనగాని, ఒక ప్రేమకథకానీ చదివేవాడికి నవరసాల్లో

దేన్నో ఒకదాన్ని ఆస్వాదించేలా చేస్తాయి. చదివినవాడు కొంతకాలం ఆ ప్రభావంలో వున్నప్పటికీ తర్వాత కోలుకుంటాడు. పెద్దగా నష్టపోడు. మీక్కూడా పేరూ, డబ్బూ ఎలాగూ వస్తుంది. మీరూ నష్టపోరు. కాని 'షేర్లు ఎలా కొనాలి?', 'గుర్రప్పందాలు ఎలా ఆడాలి?' లాంటి సబ్జెక్టులు తీసుకొని రాయటం వల్ల వాటి ప్రభావంతో నాలాంటి కొత్తవాళ్ళు ఎందరో ఆ ఆటలవైపు మొగ్గే అవకాశంవుంది. మీ కలం ప్రభావం నుండి వాస్తవంలోకి వచ్చేలోగా పతనావస్థలో ఎక్కడో మిగిలిపోతుంటారు... నాలాగే.

ఒక విషం చుక్క ఒక్క ప్రాణాన్ని మాత్రమే తీయవచ్చు. కాని మీ పాళీ నుంచి ఒక్కో విషం చుక్క నాలాంటి ఎన్నో జీవితాలను బలి తీసుకుంటుందని తెలియజెప్పటం నా ఉద్దేశ్యం.

మీ కలాన్ని సమాజాన్ని ఉద్ధరించేందుకు సద్వినియోగం చేయకపోయినా ఫర్వాలేదు. కాని సమాజంలోవున్న నాలాంటి వాళ్ళని బలహీనతలవైపు మాత్రం నడిపించేందుకు దుర్వినియోగం మాత్రం చేయకండిసార్.

ఈ వుత్తరాన్ని పోస్ట్ చేయమని కిటికీలో నుండి ఏ కుర్రాడికయినా యిస్తాను. మీకు చేరుతుందని నమ్ముతూ...

సెలవు

సి.వెంకటేశ్వర్లు

ఆ పేరూ, చిరునామా చూడగానే నాకేదో తట్టింది. ఇందాకటి పత్రికను గబగబ తిరగేశాను. భార్యా పిల్లలతో పాటు సామూహిక ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి అతడేనని నిర్థారించుకోవటానికి ఎక్కువ సమయం పట్టలేదు.


'పూర్ ఫెలో...' అని నిట్టూర్చాను.

'అతిగా ఆడివుంటాడు. కాస్త తెలివిగా కంట్రోల్‌గా ఆడివుంటే బాగుండేది' అనిపించింది. నేను రాసిన 'డబ్బు సంపాదించడమెలా?...' రెండవ భాగం కూడా విడుదలయేదాకా ఆగి దాన్ని చదివివుంటే అతడు

## జూలై

రోమన్‌లు ఒకప్పుడు జూలై నెలని క్వింటిలిస్ అని పిలిచేవారు. ఆ పిలుపుకి 'అయిదవ నెల' అని అర్థం అన్నమాట... నిజానికి ఏడవ నెలగా భావించే ఈ నెలని జూలియస్ సీజర్ పేరు కలిసేలాగ జూలై అని మార్చడం జరిగింది.

—శారవి



ఆత్మహత్య చేసుకునేవాడు కాదు. ఈ రెండవ భాగంలో 'మట్కా' జూదం గురించి రాశాను. ఏరోజుకారోజు ఫలితాలు.. . డబ్బు పెట్టుబడి కూడా చాలా తక్కువ. మహాఅయితే పదివేలు చాలు... పదేసివేల చిట్టీలు రెండు వేసి ప్రారంభంలోనే ఎత్తుకుంటే... ఈ 'మట్కా జూదం' ఆడటానికి పెట్టుబడి సిద్ధం అయిపోతుంది.

నా ఆలోచనా సరళి చాలా భిన్నంగా వుంటుంది. కాని చాలా మంది నన్ను సరిగ్గా అర్థం చేసుకోరు. యధార్థంగా ఆలోచిస్తే మాత్రం నా ఆలోచనా పద్ధతి సరయిందేనని ఒప్పుకొని తీరుతారు.

ఉదాహరణకి...

శవాన్ని పాడెమీద తీసుకువెళ్ళేప్పుడు దారిపొడుగునా పేలాలు జల్లుతూ తీసుకెళ్తారు. అది వ్యర్థం అని నేనంటే వెంటనే జనం నన్ను దుయ్యబడతారు. కాని యధార్థంగా ఆలోచిస్తే...

దేశం మొత్తంమీద రోజూ కనీసం పదివేల మందయినా చస్తున్నారు. నెలకు మూడు లక్షల మంది... సంవత్సరానికి ముప్ఫయ్ ఆరు లక్షల మంది చనిపోతున్నారు. ఒక్కో శవానికి దారిపొడుగునా చల్లటానికి కనీసం ఐదు కిలోల పేలాల చొప్పున ముప్ఫయ్ ఆరు లక్షల శవాలకు ఒక కోటీ ఎనభై లక్షల కిలోల పేలాలు వ్యర్థంగా మట్టిపాలవుతున్నాయి. మనలాంటి పేద దేశంలో యిదెంత వ్యర్థమో వేరే చెప్పాలా? వాటిని సద్వినియోగం చేస్తే ఎన్ని కడుపులు నిండుతాయో మీరే చెప్పండి. అదేదో సంప్రదాయం అడ్డొస్తే పిడికెడు పేలాలు శవం మీద వేసేస్తే సరిపోతుందిగా. ఇప్పుడు చెప్పండి. నా ఆలోచన తప్పంటారా?

వెంకటేశ్వర్లు రాసిన వుత్తరాన్ని మరోసారి చదివాను. ఎందరో మనుషులు నాకు వుత్తరాలు రాస్తుంటారు. మనిషికీ మనిషికీ మధ్య సంబంధాల గురించి గొప్పగా రాయవచ్చు. కాని ఆ మానవ సంబంధాలను బట్టి స్పందించటం మూర్ఖత్వం అంటాను. ఆ వుత్తరంలో 'ఒక విషం చుక్క ఒక ప్రాణాన్ని... తీయువచ్చు,
కాని... పాలీ కక్కే ఒక్కో విషం చుక్క...'

అన్న పదాలు నాకు బాగా నచ్చాయి. వాటిని అండర్‌లైన్ చేశాను.

ఆ పదాలు...

నేను నా కొత్త పుస్తకానికి (మట్కా జూదం) రాయవలసిన ముందుమాటకు మంచి స్ఫూర్తినిచ్చాయని... నిరాడంబరంగా ఒప్పుకుంటాను.

శవం మీద చల్లే పేలాలనే కాదు... సాహిత్యంలో పదాలనూ పొదుపుగానే వాడాలి. ఎప్పుడు ఎక్కడ ఏ పదాలు వాడితే చదివే వాడికి థ్రిల్ కలుగుతుందో అక్కడ ఆ పదాలే వాడాలి. పేలాలు కడుపు ఆకలిని తీరుస్తాయి. పదాలు సాహిత్యపు ఆకలిని తీరుస్తాయి.

ముందుమాట రాయటం ప్రారంభించాను.

మీ ఆర్థిక సమస్యలు సులభంగా తీర్చటానికే ఈ పుస్తకం రాశాను. ఒక అమృతం చినుకు ఒక్క ప్రాణాన్ని మాత్రమే రక్షించవచ్చు. కాని నా కలంపాళి నుండి జాలువారే


ఒక్కో సిరా చుక్క ఎన్నో జీవితాలకు కొత్త మలుపు నిస్తుంది. ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకోవాలనుకునే ఎంతో మందిని కాపాడుతుంది...'

ఇలా మంచి 'మూడ్'లో రాసుకుంటూ వుంటే...

వెంకటేశ్వర్లు రాసిన వుత్తరం గాలికి ఎగిరివచ్చి నాకలంపైన పడింది.

విసుగ్గా దాన్ని నలిపి చెత్తబుట్టలోకి విసిరేశాను.

అందులో అలాంటి వుత్తరాలు అప్పటికే... చాలా పడివున్నాయి.



డిజైన్:ఆర్.తారా బాలకృష్ణ (హైదరాబాద్)